ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 జనగామ
ఆదివారం 18 ఆగస్టు 2024



తయ్యం.. తత్తయ్యం..

..హే.. బాపు బంజారులం

- చెక్కు చెదరని లంబాడాల కట్టు, బొట్టు
- నాడు తండాల సంప్రదాయం.. నేడిదే ట్రెండ్

Sunday SPECIAL

7



సమాజంలో లంబాడా మహిళలది భిన్నమైన వస్త్రధారణ.. ఆ ప్రత్యేకమైన అలంకరణే వారి సౌందర్యం. రంగురంగుల అద్దాలు పొదిగిన రవికలు.. అవే రంగులు.. అద్దాలతో ఉన్న దుప్పట్టా.. మణికట్టు నుంచి మోచేతి వరకు మందపాటి తెలుపురంగు గాజులు, చెవులకు పెద్దపెద్ద వెండి దిద్దులు.. మెడలో వెండి గొలుసులు, పాత రూపాయి నాణేలతో చేసిన హారాలు, కాళ్లకు వెండి కడియాలు, గజ్జెలు ధరించడం వారి సంప్రదాయం. అదే వారి సోయగం. ఇలా ఎన్నో ప్రత్యేకతలు కలగలిసిన వేషధారణలో ఆ మహిళలు నడిచొస్తున్నా.. పాదం కదిపి జానపదానికి నృత్యం చేసినా ఆ గజ్జెల సవ్వడి వినసొంపుగా ఉంటుంది. ఇదంతా ఒకప్పటి మాట. ఆధునిక పోకడల్లో క్రమంగా ఈ వేషధారణలో కొంత మార్పులొచ్చాయి. ఈ తరం లంబాడా మహిళలు కూడా ఈ వస్త్రధారణపట్ల ఆసక్తి చూపని పరిస్థితులు. కానీ ట్రెండ్ మారుతోంది. మళ్లీ లంబాడా వస్త్రధారణవైపు దృష్టి మళ్లుతోంది. 'పాతకు సలాం.. ఇదే మా నయా ట్రెండ్' అంటూ గిరిజన మహిళలు తమ సంప్రదాయ దుస్తులు ధరించడం.. వేడుకలకు హాజరవడం కనిపిస్తోంది. అంతేకాదు ఫ్యాషన్ షోలతో పాటు వేడుకల్లో ఈ అలంకరణలు జిగేల్ మంటున్నాయి.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్

బహుజనులకు రాజ్యాధికారం కోసం సుమారు 350 ఏళ్ల క్రితం పోరుగళం విప్పిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న. నబ్బండ వర్గాలను ఏకం చేసి గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసి మొఘలాయి సామ్రాజ్యవాదుల గుండెల్లో ఫిరంగి గుండ్లు మోగించిన ధీరుడాయన. పోరాట క్రమంలో తన స్వగ్రామం రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో ఆయన ఓ శత్రుదుర్భేద్యమైన కోటను నిర్మించారు. శత్రువుల రాకను గుర్తించేలా కోటకు నాలుగు వైపులా చిన్న బురుజులు, కోట మధ్యలో పెద్ద బురుజు, పెద్ద ముఖద్వారం ఇలా అడుగడుగునా ఎన్నో విశిష్టతలు. అది

'సర్దార్' కోటపై పట్టింపేదీ?

- శిథిలమవుతున్న ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోట గోడలు
- ప్రభుత్వమే పునరుద్ధరణ పనులు చేపట్టాలంటున్న స్థానికులు
- మూడున్నర శతాబ్దాల చరిత్రను కాపాడాలని డిమాండ్
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకోవాలని విన్నపం

నేడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



ఖిలాషాపూర్‌లో కూలిపోతున్న కోట గోడలు

కేవలం ఓ కోట మాత్రమే కాదు 'సర్దార్' పోరాట పటిమ, స్ఫూర్తికి మూడున్నర శతాబ్దాలకు నిదర్శనంగా.. ఓ చారిత్రక ఆనవాలుగా నిలిచింది. అలాంటి చారిత్రక కట్టడంపై పాలకులకు పట్టింపులేకుండా పోయింది. శిథిలావస్థలో ఉన్న ఆ చరిత్రాత్మక కట్టడానికి రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పూర్వ వైభవం ఖాయమని ఆశించినా నిరాశే మిగిలింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా చొరవ చూపి కోట పునరుద్ధరణ పనులు చేపట్టాలని, లేదంటే పాపన్న కోట కాలగర్భంలో కలిసిపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- రఘునాథపల్లి

వివరాలు 8వ పేజీలో..

వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

- మునిసిపల్ రెవెన్యూ పెంచాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి
- పలు సమీక్షల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, ఆగస్టు 17: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్కరు కూడా ప్రాణం కోల్పోకూడదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం జనగామలోని కలెక్టరేట్‌లో వైద్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియం త్రణపై ప్రభుత్వం దృష్టి సారించిందని, వైద్యులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా రోగుల రక్త నమూనాల శాంపిల్స్ సేకరిం చాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతామని, ఎవరైనా వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

మునిసిపల్ రెవెన్యూ పెంచాలి

మునిసిపల్ రెవెన్యూ పెంచేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్, ప్రచార హోర్డింగ్స్ అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు, రెంటల్ చార్జీలు, జరిమానాలపై తగు చర్యలు తీసుకొని మునిసిపల్ ఆదాయాన్ని పెంచాలన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 15 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పొడిగించడం జరిగిందన్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేసి నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

జిల్లాలోని వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. హాస్టళ్ల పరిరక్షణపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ వసతి గృహాల విద్యార్థులకు అందజేసే ఆహార పదార్థాలు, స్టాకు రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భోజనశాల శుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితులు పరీక్షిస్తూ వైద్య చికిత్స అందించాలన్నారు. ఆయా సమీక్షల్లో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, డీఈవో రాము, డీఎంహెచ్‌వో రవీందర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంక్షేమ శాఖ అధికారులు రవీందర్, దయానందరాణి తదితరులు పాల్గొన్నారు.

7



నగరంలో కీర్తిసురేష్

'జోస్ అలుక్కాస్' ప్రారంభానికి హాజరు

బాలనటిగా.. ఆ తర్వాత హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని.. తెలుగుతో పాటు పలు భాషల్లో నటిస్తూ అలరిస్తున్న 'మహా నటి' కీర్తిసురేష్ శనివారం నగరంలో సందడి చేశారు. హనుమకొండలోని నక్కలగుట్టలో జోస్ అలుక్కాస్ బంగారు ఆభరణాల షోరూమ్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి, జోస్‌అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుక్కా, పాల్ జే, అలుక్కా, జాన్ అలుక్కా తదితరులు పాల్గొన్నారు.

- కాళోజీ జంక్షన్

డ్రాపౌట్ విద్యార్థులకు 'ఓపెన్' ఓ వరం

ఆర్డీవో డీఎస్ వెంకన్న



స్టేషన్‌ఘన్‌పూర్ జూనియర్ కళాశాలలో ఓపెన్ స్కూల్ పోస్టర్లు విడుదల చేస్తున్న ఆర్డీవో వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, ఆగస్టు 17: నేరుగా పాఠశాలకు, కళాశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి ఓపెన్ స్కూల్ విద్య ఒక వరం లాంటిదని ఆర్డీవో డీఎస్.వెంకన్న అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ హైస్కూల్‌కు ఈ ఏడాది నూతనంగా మంజూరైన ఓపెన్ టెన్త్, ఇంటర్ కేంద్రాన్ని ఆర్డీవో శనివారం ప్రారంభించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లు, బ్రోచర్లను ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎం.శంకర్‌రావుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ విద్యను అందించాలన్న లక్ష్యంతో మధ్యలో చదువు మానేసిన వారికి విద్యార్హతలు పెంచుకునే సదవకాశం కల్పిస్తున్నదన్నారు. సామాజిక, ఆర్థిక అంశాల్లో వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులు ఎంపిక చేసుకుని ఆదివారాలు, సెలవు రోజుల్లో ముఖాముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశం పొందగోరే అభ్యర్థులు ఘన్‌పూర్ హైస్కూల్‌లోని అధ్యయన కేంద్రంలో కోఆర్డినేటర్లను సంప్రదించాలన్నారు. వారి సూచనల మేరకు ఆన్‌లైన్ రుసుం చెల్లించి ప్రవేశాలకు సెప్టెంబరు 10 చివరి తేదీ అన్నారు. దూరవిద్యలో ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ కోర్సులు చదవే ఈ అవకాశాన్ని డ్రాపౌట్ విద్యార్థులు, తదితరులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి చంద్రభాను, ఎంఎన్‌వో కొమురయ్య, హైస్కూల్ హెచ్ఎం సంపత్, సెంటర్ కోఆర్డినేటర్ బి.రవికుమార్, సదామోహన్, అశోక్, ఎంఆర్‌సీ సిబ్బంది గిరి, జ్యోతి, రమేశ్, లవన్, వి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాచార ఘటనపై

వెల్లువెత్తిన నిరసనలు

- జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్ల రాస్తారోకో
- ఏబీవీపీ ఆధ్వర్యంలో వెస్ట్‌బెంగాల్ సీఎం దిష్టిబొమ్మ దహనం
- పట్టణంలో నిలిచిన ఓపీ సేవలు.. రోగుల ఇబ్బందులు



జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న జూనియర్ డాక్టర్లు

జనగామ రూరల్, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనపై జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సంఘటనకు నిరసనగా శనివారం జూనియర్ డాక్టర్లు వైద్యసేవలు నిలిపివేసి రాస్తారోకో చేపట్టారు. వీరికి జనగామ పట్టణంలోని ప్రైవేటు వైద్యులు సంఘీభావం ప్రకటించారు. దీంతో జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా ఓపీ సేవలు నిలిచిపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో వెస్ట్ బెంగాల్ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.

కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం జరిపి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్లు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోతో నలువైపుల నుంచి వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. దాదాపు గంట పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జూనియర్ డాక్టర్లకు పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు ఓపీ సేవలు నిలిపివేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ పేదల ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఈ సంఘటనపై బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జలగం విజయ్, తేజస్విని, వంశీ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ చౌరస్తాలో వెస్ట్‌బెంగాల్ సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఏబీవీపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

జనగామ కల్చరల్: కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆస్పత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచారాన్ని ఖండిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం వెస్ట్‌బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిష్టిబొమ్మను పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్‌లో ఒక మహిళ సీఎంగా ఉన్నా కూడా ఆ రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి రక్షణ లేదన్నారు. మమతా బెనర్జీ సీఎం పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హత్యాచారం ఘటనకు కారకులైన నిందితులను శిక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడుతుందంటే ఈ సంఘటనలో ఎంతటి వారున్నారో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా నిందితులను శిక్షించి వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

ఈ సంఘటనపై న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్, నితీష్, వంశీ, జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ హర్షవర్ధన్, పట్టణ కార్యదర్శి మూలక రాకేష్, మహేందర్, వీరేందర్, అరవింద్, గణేష్, నరేష్, ఉదయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. తొలుత హత్యాచార సంఘటనను ఖండిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

టీపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలి

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ - 8లో

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

జఫర్‌గఢ్, ఆగస్టు 17: కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకటమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జఫర్‌గఢ్‌లో సంఘం మండల అధ్యక్షుడు గడ్డం రాజు అధ్యక్షతన గీత కార్మికుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఎన్నికల ముందుకు గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు సేఫ్టీ మోకులు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, వైకల్యం చెందిన వారికి రూ.లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులను తొలగించాలన్నారు. ప్రతీ గీతకార్మికుడికి చేయూత పథకం ద్వారా నెలకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలని, ద్విచక్ర వాహనాలను పంపిణీ చేయడంతో పాటు గీత కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించి టాడీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు చేపట్టేలా కొత్త చట్టం తేవాలన్నారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి, ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని, జనగామ జిల్లాకు ఆయన పేరు పెట్టాలని కోరారు. అలాగే సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు ఉప్పలయ్య, వెంకటమల్లయ్య తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా, మండల ప్రతినిధులు నాయిని యాదగిరి, మేరుగు నర్సింగం, మూల యాకయ్య, వడ్లకొండ సుధాకర్, మల్లం రాజమౌళి, కొండల్‌గౌడ్, కొమురయ్య, యాకయ్య, చిర్ర చందర్, ఉపేందర్, సాయికుమార్, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటమల్లయ్య

వేడుకగా వేంకటేశ్వరస్వామి వార కల్యాణం

భారీగా తరలివచ్చిన భక్తులు

చిలుపూర్, ఆగస్టు 17: మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి వార కల్యాణాన్ని శనివారం వేడుకగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో చేపట్టిన కల్యాణ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కాగా, ఆలయ ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, రాంబ్రహ్మాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల మధ్య వేంకటేశ్వర స్వామి-పద్మావతి అమ్మవార్ల కల్యాణ వేడుకలను వైభవంగా ముగించారు. అనంతరం కల్యాణంలో కూర్చున్న కుటుంబాలకు స్వామి వారి శేష వస్త్రాలతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు, గుల్లపల్లి శ్రీనివాస్-భవానీ, ప్రీతమ్‌రాజ్, మాజీ ధర్మకర్త సంగోజు మోహనాచారి, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డు అసిస్టెంట్ వీరన్న, విశాల్, గాదె రాజశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వర స్వామి కల్యాణం జరిపిస్తున్న పూజారులు

వెండి పాత్రల బహూకరణ

వేంకన్న స్వామి వార కల్యాణానికి హాజరైన హైదరాబాద్‌కు చెందిన భక్తుడు, కామధేను వేద విద్యాపీఠం ట్రస్టు చైర్మన్ చిలుకూరి నాగేంద్రకుమార్ స్వామి వారికి రూ.20వేల విలువ గల వెండి పళ్లెంతో పాటు, పాత్రలను బహూకరించారు.


ఈసందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తమ ఇంటి ఇలవేల్పు బుగులు వేంకటేశ్వర స్వామిని ప్రతీ యేటా శ్రావణ మాసంలో కుటుంబంతో దర్శించుకుంటామని పేర్కొన్నారు.

అట్టహాసంగా 'జోస్ అలుక్కాస్' ప్రారంభం


హనుమకొండ నక్కలగుట్టలో జోస్ అలుక్కాస్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కాళోజీ జంక్షన్, ఆగస్టు 17: బంగారు ఆభరణాల విక్రయాల్లో రిటైల్ రంగంలో అగ్రగామి సంస్థ అయిన జోస్ అలుక్కాస్ హనుమకొండలోని నక్కలగుట్టలో సరికొత్త షోరూమ్‌ను శనివారం ప్రారంభించింది. షోరూమ్‌ను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొనగా, సినీ నటి కీర్తిసురేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. వేడుకలో జోస్ అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుక్కా, పాల్ జే, అలుక్కా, జాన్ అలుక్కా పాల్గొన్నారు. ప్రారంభోత్సవం నాటి నుంచి ఈ నెల 21 వరకు రూ.60వేల విలువైన బంగారు, వజ్రాభరణాలు కొనుగోలు చేసిన కస్టమర్లకు ప్రోత్సాహకంగా ఒక బంగారు నాణాన్ని ఉచితంగా అందిస్తున్నారు. ఇంకా అదనంగా వజ్రాలపైన 20 శాతం తగ్గింపు, ప్లాటినం ఆభరణాలపైన 7 శాతం తగ్గింపును నిర్వాహకులు ప్రకటించారు. షోరూమ్‌లో ప్రతీ ఆభరణం కొనుగోలుతో ఒక బహుమతిని కూడా అందజేస్తున్నారు. అలాగే వివాహ ఆభరణాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపులు చేయనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జోస్ అలుక్కా మాట్లాడుతూ.. షోరూమ్‌లో విస్తృతమైన, ఆకర్షణీయమైన కలెక్షన్లతో నింపినట్లు వివరించారు. కస్టమర్లు హాల్‌మార్కు కలిగిన పాత బంగారాన్ని కొత్త బంగారు ఆభరణాలతో మార్పిడి చేసుకొని వాటితో లభించే లాభాలను పొందాలన్నారు. ఇక్కడ బంగారం, వజ్రాలు, వెండి, ప్లాటినం, కలెక్షన్లు, అత్యాధునిక డిజైన్లు లభ్యమవుతాయని అన్నారు. కాగా,60వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆరు ఎంజీ ఆస్టర్, కార్లు, గృహోపకరణాలు, బంగారునాణాలతో సహా సుమారు రూ.6కోట్ల బహుమతులను ప్రకటించింది.






'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ హరీష్‌కు జాతీయ అవార్డు



హనుమకొండ టౌన్, ఆగస్టు 17: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ -2024 పోటీల్లో 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్ వీరగోని హరీష్‌కు బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా 500 ఎంట్రీలు రాగా, వీరగోని హరీష్ తీసిన వరంగల్ వేయిస్తంభాల ఆలయం ఫొటోకు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్‌ను 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ వర్ధినేని రఘుపతిరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ కొల్లు రాజేష్, బ్యూరో చీఫ్ తడక రాజనారాయణ, తదితరులు అభినందించారు.



తయ్యం.. తత్తయ్యం..

చెక్కు చెదరని లంబాడాల కట్టు, బొట్టు నాడు తండాల సంప్రదాయం.. నేడిదే ట్రెండ్

..హే.. బాపు బంజారులం..



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 17 : 'తయ్యం..తత్తయ్యం.. తయ్యం.. తత్తయ్యం... 'హే... బాపు బంజారులం..' ఈ జానపద గేయం తెలంగాణ ప్రతీ పల్లెలో మారుమోగుతూ ఉంటుంది. ప్రధానంగా గిరిజన ప్రాబల్య ప్రాంతాలతో పాటు గిరిజనేతర ప్రాంతాల్లోనూ జోష్ నింపే ఈ జానపద గేయాన్ని పాఠశాలలు, కళాశాలల వార్షికోత్సవాలే కాదు.. ప్రతీ కార్యక్రమంలోనూ ఈ సంప్రదాయ నృత్యం చేస్తూ కనిపిస్తుంటారు. బంజార సంప్రదాయ దుస్తులు ధరించిన పిల్లలు.. మహిళలు పాదం కదుపుతారు. అయితే ఇక్కడో ప్రత్యేకత ఉంది. వీరు ధరించే దుస్తులు, ఆభరణాలు పూర్వకాల బంజారాల సంప్రదాయానివే అయినా ప్రస్తుతం అవి నయా ట్రెండ్‌గా.. పార్టీవేర్ దుస్తులుగా మారిపోతున్నాయి. ఫ్యాషన్ షోలతో పాటు పార్టీల్లో ఈ అలంకరణలు, దుస్తులు అందరినీ అలరిస్తున్నాయి. ఇలా చెక్కుచెదరని బంజారా సంప్రదాయ వైభవంపై ఆదివారం ప్రత్యేక కథనం.

అనేక రంగులు.. హంగులు..

రంగురంగుల అద్దాల రవిక, అవే రంగులు.. నెత్తిన అద్దాలు పొదిగిన దుప్పట్టా లాంటి వస్త్రం, మణికట్టు నుంచి మోచేతివరకు ప్రత్యేకంగా తయారు చేసిన మందపాటి గాజులు, చెవ్వులకు పెద్దపెద్ద వెండి దిద్దులు..... మెడలో వెండి గొలుసులు....అదే స్థాయిలో పాత రూపాయి నాణేలతో తయారు చేసిన గొలుసులు ధరించడం లంబాడా మహిళల సోయగం. ఈ వేషధారణలో లంబాడా మహిళలు నడుస్తున్నా.. పాదం కదిపి ఆడినా గజ్జెల సవ్వడి శబ్దం వినసొంపుగా ఉంటుంది. ఇదంతా ఒకప్పటి మాటే. ఆధునిక పోకడల్లో కొంత మార్పు చోటు చేసుకున్నా.. మళ్లీ 'పాతకు సలాం' అంటూ ఈ సంప్రదాయ అలంకరణలు నయా ట్రెండ్‌గా మారుతున్నాయి. లంబాడా మహిళలు తమ సంప్రదాయ దుస్తులను ధరించి వివాహ, ఇతర వేడుకల్లో పాల్గొనడం మళ్లీ పెరుగుతోంది.

ఈ ట్రెండ్ వ్యాపారానికి డిమాండే...

లంబాడాల సంప్రదాయ దుస్తులు, అలంకరణ వస్తువులు ప్రత్యేకంగా తయారు చేసి విక్రయించే వ్యాపారానికి మళ్లీ డిమాండ్ వచ్చేస్తోంది. ఒకప్పుడు దుస్తులను పట్కారోలుగా వ్యవహరించే బీసీ వర్గానికి చెందిన కొందరు మాత్రమే తయారు చేసేవారు. నయా ట్రెండ్‌గా దీనికి మార్కెట్ పెరుగుతుండడంతో అన్నివర్గాల వారు ఈ దిశగా దుస్తుల తయారీకి ఆసక్తి చూపుతున్నారు. పాఠశాలల వార్షికోత్సవాలు, గణతంత్ర, స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జానపద నృత్యాలు చేసే కళాబృందాలు, ఫ్యాషన్ షోల సందర్భంగా వీటికి గిరాకీ ఉంటోంది.

సంప్రదాయ దుస్తులివే..

ప్రధానంగా సంప్రదాయ దుస్తులు, వస్తువులో కాంఢ్లీ(జాకెట్), పాట (ముసుగు), కడపాలు, గాజులకు ముందు వేసే చలియా, బేగార్లు, వంకిడీలు, బలియాలు, కాంట్లీగుగ్గురా, చట్కియా (మట్టెలు), కస్సె, కాలిగజ్జెలు, గజ్జెల లాగులు లభిస్తున్నాయి.

దుస్తులు, రేట్లు....

కాంఢ్లీ జాకెట్లు రూ.1000, పాట రూ.450, కడపాఫైన్ రూ.100, 12గాజులకు రూ.200, వాంకిడీ జత రూ.1000, కాంట్లీగుగ్గురా ఒక్కటికి రూ.20, చట్కియా (మట్టెలు) రూ.150, కస్సె జత రూ.800, కాలిగజ్జెలు జత రూ.800పైగా, గజ్జెల లాగులు రూ.2000, అంగూతర పెద్దవేలు మట్టెలు రూ.160 ఉన్నాయి.

ప్రోత్సహిస్తే మా కుటుంబాలకు జీవనోపాధి

ఎ. మదన్, లంబాడా గాజుల వ్యాపారి, మహబూబాబాద్



ఒకప్పుడు బాగానే నడిచిన లంబాడా గిరిజనులు సాంప్రదాయ దుస్తుల వాడకం క్రమంగా తగ్గింది. కానీ ఇప్పుడిప్పుడే కాస్త పుంజుకుంటోంది. అత్యధికంగా గిరిజనులు ఉండే మానుకోట ప్రాంతంలో ఒకప్పుడు 15 షాపుల్లో కేవలం గిరిజన సంప్రదాయ దుస్తులనే విక్రయించే వారు. రానురాను గిరిజన దుస్తులపై మోజు తగ్గడమో.. పాశ్చాత్య దుస్తులపై వ్యామోహం పెరగడమో గిరిజన సాంప్రదాయ దుస్తులను కొనుగోలు చేసే వారు తక్కువయ్యారు. అయినా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా ఈ దుస్తులను కోరుతూ.. రావడం మా వృత్తికి ఆశాజనకం. సంప్రదాయ దుస్తుల తయారీకి ప్రభుత్వం ప్రోత్సహిస్తే మా జీవనోపాధి మెరుగుపడుతుంది.

శైలజకు జేఎన్‌టీయూ డాక్టరేట్



వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 17: వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పోకల శైలజకు జేఎన్‌టీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ప్రొఫెసర్ గురురావు పర్యవేక్షణలో నావెల్ సెక్యూటర్ మల్టీ పాత్ రోటింగ్ అల్గారితమ్ ఫర్ మొబైల్ అడ్‌హక్ నెట్‌వర్క్ అనే అంశంపై శైలజ సమర్పించిన పరిశోధన గ్రంథానికి ఆమెకు జేఎన్‌టీయూ డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.



JOBS / WANTED

★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executies & Electricians అర్జెంటుగా కావలెను సంప్ర॥ 9392290593

AJW-5715

WANTED TEACHERS

★ To Teach 2nd to 5th All Subjects, 6th to 10th Physical Science & IIT, Fluence in English, Contact, New Koutilyas SA High School, Kareemabad, Wgl. Cell : 9393949848

AJW-188182

WANTED TEACHERS

★ Telugu 1st To 8th Class P.E.T. (Un Married) New Vision High School, Near Gimbavi (Vill) Laknepally (Md), Narsampet. Dist Wgl Cell : 9550633624, 9849464761

AJW-188277

WANTED

★ లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నీచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ & బాయ్స్, మార్కెటింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సం.ప్ర॥ 9347881523, 8341134777

AJW-199009

WANTED

★ హన్మకొండ, చౌరస్తా లోని రెడిమేడ్ బట్టల షాపులో పని చేయుటకు సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను Cont : 9908925685

AJW-199079

AAA RESIDENCY
3-BHK SINGLE FLOOR SINGLE FLAT
(Only 5 Premium Flats)



1st Bank Colony, Pochamma Maidan, Warangal.
Ready to Occupy in శ్రావణ మాసం
Each Flat 2476 SFT. Area with 84 Sq. Yards (UDS)
Contact:
9393538001
9393938001

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: చార్‌ధామ్ 20/9 రూ.30 వేలు, నేపాల్ ముక్తినాథ్ 14/10 రూ.33 వేలు, కార్తీకం కాశి 6/11 రూ.17500/-, రామేశ్వరం 25/11 రూ.18500/- సంప్ర: 9908844377

AJH 4264

సాయి సేవా ట్రస్టు (వృద్ధాశ్రమము)

★ హన్మకొండ, వడ్డేపల్లి యందు అద్దెకు వసతులతో గత 10 సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా భ్రూణ అందుబాటులోకి తేవడం జరిగింది. దయచేసి సం.ప్ర॥ 9848444020, 9110551597

AJW-188437

సిద్ధివినాయక వాటర్ ప్రూఫింగ్

★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజ్, గోడ బెమ్ములు, గోడ బ్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీల బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నీకల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర: 7989775119

AJH-002574

PLOT FOR SALE

★ హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ ప్రక్కన సాయిని గార్డెన్స్ దగ్గర లే అవుట్ ప్లాటు 605 గ॥లు (66x83) LRS గజం : 35000/- West Face అమ్మబడును. Negotiable సం.ప్ర॥ 8008528525

AJW-199054

PLOTS FOR SALE

★ ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో & 30 KM లోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సం.ప్ర॥ 9281141001

AJW-3939

KUDA PLOTS FOR SALE

★ రాంపూర్ ORR నుండి పెండ్యాల (NH 163) వెళ్ళే 60ft రోడ్డుకి Kuda Layout Plots కేవలం Rs. 7500/- Sq.Yards. 1 Year EMI Facility. Cont : 9553182182

AJW-199076

EMI పద్ధతిలో PLOTS అడ్వాన్స్ రిజిస్ట్రేషన్

★ EMI పద్ధతిలో 1,50,000/–లకే 121 చ॥గ॥ల ఫామ్ ల్యాండ్ అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ చేయబడును. సం.ప్ర॥ 9704128229, 9154047144

AJW-199074

NEW HOUSE & PLOT FOR SALE

★ కొత్త ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు సిద్ధంగా ఉంది. మరియు లక్ష్మీ మెగా టౌన్ షిప్, దేశాయిపేట్ వరంగల్‌లో N/F ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం.ప్ర॥ 9949529988

AJW-7612

LAND FOR SALE

★ తొర్రూరు మం॥ ఫత్తేపూర్ గ్రామంలో గల 3 ఎకరాల చెలక, 3 ఎకరాల పొలం, 4 ఎకరాల చెరువు భూమి మొత్తం అమ్మబడును. పూర్తి వివరాలకై సం.ప్ర॥ 9000105205

AJW-188271

HOUSE FOR SALE
మంచి ఆర్కిటెక్చరల్ డిజైనతో ఇండిపెండెంట్
Luxurious Building in 300 Sq.Yds, Plot in Prime Location, Road No.9, Advocates Colony, Hanamkonda. Ground Floor with Two Single Bed Room Portions; First & 2nd Floor Duplex House with 3 Bed - 4 Bath, Two Full Sized Balconies, Wardrobes, Modular Kitchen, Marble Flooring, Survelliance System, etc.,
Contact / Whatsup :
9550398128

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల. E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BH+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes, 1 బోర్, WMC వాటర్. సం.ప్ర॥ 9490421153, 9652979107

AJM-12124

HOUSE FOR SALE

★ వరంగల్లు, వర్ధంపేట రోడ్, లేబర్ కాలనీ బస్టాండ్ సెంటర్ నందు 200 చ॥గజముల స్థలములో Reconstruction చేయబడిన Two Bedrooms గల House దాని ముందు నెలకు రూ.20,000/- ఇన్‌కం గల మూడు షాపింగ్ షట్టర్లుతో సహ అమ్మబడును. సం.ప్ర॥ 9700563645

AJW-5717

అంజనీ వాటర్ ప్రూఫింగ్

★ రూఫ్, స్లాబ్, టైల్స్, సైడ్ గోడ, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవంగల టెక్నీషియన్స్‌తో 10 సం.ల గ్యారంటీతో అరికట్టబడును. ఫ్రీ: 8688052198

AJH-491

గూడ్స్ వెహికిల్ అమ్మబడును

★ అశోక్ లే ల్యాండ్ పాట్నర్ గూడ్స్ క్యారియర్ BS4 2018 మోడల్ కంటెయినర్ బాడి, మంచి కండీషన్ గల వెహికిల్ అమ్మబడును. సం.ప్ర॥ 8142141234

AJW-199050

FLAT FOR SALE

★ 2 & 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No.II. Loan Facility Available. Cont : 7382332244, 7799320832

AJW-199071

FLATS FOR SALE

★ వరంగల్ దేశాయిపేట రోడ్ సూర్యబార్ పక్కలేన్ ఏకశిలా నగర్ మెయిన్ రోడ్‌లో 3BHK కొత్త ఫ్లాట్స్ (1600/1800Sft) అమ్మకమునకు కలవు. సం.ప్ర॥ +91 9848225151, What'sup No. +91 8519905644

AJW-17173

FLAT FOR SALE

★ 3 BHK Flat for sale 1440 Sq.ft East facing in Prime Location Fully Furnished Ground Floor Balasamudhram,Hanamkonda Cont : 9849944273

AJW-5721

FLAT FOR SALE

★ హన్మకోండ బ్రాహ్మణవాడలో కామెశ్వరి ARKED-2 లో 2nd Floor B-2 2BHK 720 Sqft ఫ్లాట్ అమ్మబడును Cont : 9849334286

AJW-199080

FLAT FOR SALE

★ Hunter Road Warangal 3BHk Flat 1970 Sft 2nd Floor with Wood work @ Yathiraja Nilayam Nilayam. Cell : 9849455000, 9490022014

AJH-16342

HOUSE FOR SALE

★ హన్మకొండ చింతగట్టు BGR SKY స్కూల్ ప్రక్కన 100 గజాల్లో G+1 East Facing ఇండ్లు 2 అమ్మబడును. పైన డబుల్ బెడ్‌రూం, క్రింద పార్కింగ్ ఓపెన్. సం.ప్ర॥ 8978089901, 6281144016

AJW-199081

HOUSE FOR SALE

★ భాజీపేట బాపూజీనగర్ మెయిన్‌రోడ్‌లో 108 చ॥గ॥ దాబా Shope cum House అమ్మబడును. ధర : 1,40,00,000/- Negotiable / Genuine. సం.ప్ర॥ 6302469119, ఇ.నెం.1-6-126/1, వెంకటరమణ కిరాణం.

AJW-188356

HOUSE FOR SALE

★ HNK, యాదవ్ నగర్ నుండి రెడ్డిపురం రోడ్‌లో విజయలక్ష్మీ కాలనీ, రోడ్ నెం.2లో 30 ఫీట్ల రోడ్ G+1 పర్మిషన్ గల 133 ఇల్లు 30x40 East / North అమ్మబడును. సం.ప్ర॥9700101918

AJW-5730

ఇల్లు అమ్మకం

★ 122 గజాల North-West కార్నర్ ఇల్లు, పాపయ్యపేట్ మసీద్ దగ్గర, పుల్లారెడ్డి పేంట్స్ ప్రక్క సందులో అమ్మకానికి కలదు. సం.ప్ర : ఉదయగిరి అమిత 9652955199, 9581340262

AJW-2319

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199060

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

FOR LEASE

★ Good Running Stone Icecream Business With Franchises brand for Lease Near Naminagar Main Road With well Placed Interior & Furniture. Very Good Opportunity for those Planning to start Business with Zero effort with less Investment. Ph: 9154983214, 8330938112

AJW-199156

FOR LEASE

★ Commerical Space Available 3600 Sq.Y. Including 2 Commerical Sheds Suitable for showrooms, Godowns. etc. Main Road, Mulugu 'X' Road Warangal. Ph : 9154983214, 8330938112

AJW-199156

TO-LET

★ HNK చౌరస్తా Bata Shop ప్రక్క బిల్డింగ్‌లో 4th Floor లో సింగిల్ రూమ్ (పీజీ)Ltd. ఫ్యామిలీకి, లేబర్ ఫ్యామిలీకి అనుకూలం మరియు 1st Floor లో 1రూమ్ కమర్షియల్ ష్యాడింగ్ సెంటర్, కంగన్‌హాల్, టైలరింగ్ షాప్, Any Office కు అనుకూలం Cont: 9849881766

AJW-199078

16500 Sq.Ft. TO-LET

★ 5500 చ॥గల సింగిల్ ఫ్లోర్, మొత్తం 16500 చ॥గ॥ల 3 అంతస్తులు. హాస్పిటల్స్‌కు మరియు కమర్షియల్ బ్యాంక్‌లకు కిరాయికి ఇవ్వబడును. కాకతీయ యూనివర్సిటీకి 1వ గేటు ఎదురుగా, హన్మకొండ. సం.ప్ర॥ 9849385402

AJW-5722

CHANGE OF NAME

★ I, NEELARAPU RANJEETH KUMAR (Old Name). H.No :9-2-209, Girmajipet, Warangal,T.G. have Changed my name from **NEELARAPU RANJEETH KUMAR TO NEELARAPU RANJITH KUMAR (New Name)**, S/o. **NEELARAPU LAXMINARAYANA** in all My Records.

AJW-5724

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.





అనువైన స్థలంలో మండల కాంప్లెక్స్ నిర్మాణం

▸▸ ఆర్డీవో డీఎస్ వెంకన్న



చిలుపూర్‌లో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో డీఎస్ వెంకన్న

చిలుపూర్, ఆగస్టు 17: అనువైన స్థలంలో మండల కాంప్లెక్స్ (ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయం) నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని చిలుపూర్ రెవెన్యూ సర్వే నంబర్ 197లో ఉన్న 6 ఎకరాలతో పాటు, వెంకటాద్రిపేట రెవెన్యూ సర్వేనంబర్ 182లో ఉన్న మరో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ చిలుపూర్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, నాయబ్ తహసీల్దార్ రామారావు, ఎమ్మార్ఐ కలువల శ్రీనివాస్, సర్వేయర్ నరేష్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

రఘునాథపల్లి, ఆగస్టు 17: ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాంను సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరందాస్, సంతోష్‌కుమార్, యెడ్ల శ్రీనివాస్, భాస్కర్, చక్రపాణి, రవి తదితరులు ఉన్నారు.

టీపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలి

▸▸ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

జనగామ కల్చరల్, ఆగస్టు 17: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే 'విద్యా సదస్సు - పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల అభినందన సభ'ను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, నల్లనాగుల రాజు కోరారు. శనివారం పట్టణంలోని ఉమాపతి భవన్‌లో లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18న జనగామలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో పాటు ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ, విద్యా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో 'సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర' అంశంపై ఓయూ ప్రొఫెసర్ సి.కాశీం, 'సమకాలీన జాతీయ ఆర్థికపరిస్థితులు' అనే అంశంపై ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నరసింహారెడ్డి ప్రసంగిస్తారన్నారు. ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వజ్రయ్య, అంకుశావలి, శ్రీహరి, వెంకన్న, రాజారెడ్డి, ప్రభాకర్, రాజయ్య, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి, ఆగస్టు 17: సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. మండలంలోని వెల్ది గ్రామంలో సీపీ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీసు కళాబృందం సభ్యులు శనివారం రాత్రి సైబర్ మోసాలు, బాల్యవివాహాలు, బాలకార్మికులు, డయల్-100, సీసీ కెమెరాల వినియోగంతో పాటు గుట్కా, గంజాయి, డ్రగ్స్‌తో యువకులు తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, వృద్ధ తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని, తదితర అంశాలపై ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ క్రైమ్స్ నాటిక ప్రదర్శనతో సైబర్ మోసాలకు బలికాకుండా వ్యవహరించాల్సిన తీరుపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు సైబర్ టోల్‌ఫ్రీ నంబర్ 1930 గురించి వివరించారు. కార్యక్రమంలో జాగృతి పోలీసు కళాబృందం ఇన్‌చార్జ్ ఏఎస్ఐ నాగమణి, హెడ్ కానిస్టేబుళ్లు విలియం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రత్నయ్య, యుగందర్, వీరన్న, సురేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెరిట్ స్కాలర్‌షిప్‌లు సాధించాలి



విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, ఆగస్టు 17: విద్యార్థులు పట్టుదలతో చదివి జాతీయ స్థాయి స్కాలర్‌షిప్ సాధించాలని హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక శివునిపల్లి హైస్కూల్‌లో నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరు కాబోతున్న శివునిపల్లి, గూడూరు హైస్కూళ్లకు చెందిన 30మంది 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు కేంద్రం నెలకు రూ.1000 చొప్పున ఏటా రూ.12వేలు ఇంటర్ పూర్తిచేసే వరకు నాలుగేళ్లు అందిస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే అన్ని రంగాల్లో రాణించగలరన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే ప్రతి విద్యార్థికి తాను రూ.1000 చొప్పున ప్రోత్సాహక నగదు ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె.రమేశ్, ఉపాధ్యాయులు కె.ప్రవీణ్, గాజుల రవి, చంద్రమోహన్, శ్రీనికాంత్, రాధాకృష్ణ, ఇ.రమేశ్, శర్మ, అరుణ, రజని, సీఆర్‌పీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు పెట్టాలి

పాలకుర్తి, ఆగస్టు 17: బసవ పురాణ గ్రంథకర్త పాల్కురికి సోమనాథుడు తెలంగాణకు చెందిన అసలు సిసలైన కవి అని, తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి విద్యాసంస్థల విభజనలో భాగంగా ఏర్పడనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని సాహితీ వేత్త, అధ్యాపకుడు డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్య ఆకాశానికి సూర్యచంద్రులనదగిన పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన తెలంగాణకు చెందిన వారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కవులు, కళాకారులకు అన్యాయం జరిగిందని, అప్పుడు రాష్ట్రంలో రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయానికి నన్నయ పేరును, రాయలసీమలోని కడపలో ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయానికి వేమన పేరు పెట్టి తెలంగాణ నల్లగొండలోని విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టకుండా మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంగా నామకరణం చేశారన్నారు. సోమనాథుడి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల్లో ఘనంగా రాఖీ వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, ఆగస్టు 17: సోదర ప్రేమకు ప్రతీకగా జరుపుకునే రాఖీ వేడుకలను శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లోని పీఎస్‌లు, యూపీఎస్‌లు, హైస్కూళ్లలో విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు అందించారు.

• చిలుపూర్ : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. జిల్లా నాయకుడు దోమ రవీందర్‌రెడ్డి, పూజారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



శిథిలమవుతున్న ఖిలాషాపూర్ కోట ముఖ ద్వారం



కోట మధ్యలో ఉన్న బురుజు

'సర్దార్' కోటపై పట్టింపేదీ?

▸▸ శిథిలమవుతున్న ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోట గోడలు

▸▸ ప్రభుత్వమే పునరుద్ధరణ పనులు చేపట్టాలంటున్న స్థానికులు

▸▸ నేడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

రఘునాథపల్లి, ఆగస్టు 17: బహుజనులకు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలను ఏకం చేసి మొఘలాయి సామ్రాజ్యవాదులను గడగడ లాడించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో నిర్మించిన కోట మూడున్నర శతాబ్దాలుగా ఆయన పోరాటానికి నిదర్శనంగా.. ఓ చారిత్రక ఆనవాలుగా నిలుస్తోంది. 18వ శతాబ్దం ప్రథమాంకంలో ఔరంగజేబు పాలనలో మొఘల్ సామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న రాచరిక పోకడలను, ప్రజల పట్ల వారి అణచివేతలను సహించలేక సర్వాయి పాపన్న అణగారిన వర్గాల విముక్తి కోసం సబ్బండ వర్గాలతో గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేశారు. ఖిలాషాపూర్ కోటను నిర్మించి అక్కడి నుంచే మొఘల్ సామ్రాజ్య వాదులపై పోరాటానికి శ్రీకారం చుట్టారు.

చరిత్రకు ఆనవాలుగా కట్టడం

పన్నెండు మంది భిన్న కులాల వారితో పాపన్న ఏర్పాటు చేసుకున్న సైన్యం 12వేలకు విస్తరించి మొఘలాయిల గుండెల్లో ఫిరంగి మోగించారని చరిత్ర చెబుతోంది. ఆసమయంలో శత్రుదుర్భేద్యంగా ఖిలాషాపూర్‌లో కోటను నిర్మించిన పాపన్న ఆ కోటకు నాలుగు వైపుల శత్రువుల రాకను గుర్తించేందుకు చిన్న బురుజులు, కోట మధ్యలో పెద్ద బురుజును నిర్మించారు. ఈ కోట నుంచి తాటికొండ వరకు, అలాగే భువనగిరి కోట వరకు సొరంగమార్గం ఉన్నట్టు చరిత్ర చెబుతోంది. కుందేలు కుక్కను తరిమిన పౌరుషాల పోరుగడ్డ ఖిలాషాపూర్‌లో 1650వ సంవత్సరం ఆగస్టు 18న పాపన్న జన్మించారని, గౌడ కులంలో పుట్టిన పాపన్నకు పసిబిడ్డగా ఉన్నప్పుడు నాగుపాము తన పడగను నీడగా పట్టిందని చరిత్రకారులు చెబుతారు.

కోట రక్షణపై దృష్టి పెట్టని గత ప్రభుత్వం

రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొలువుదీరిన బీఆర్ ఎస్ ప్రభుత్వం.. ఇదే గ్రామానికి చెందిన ఉమ్మడి రాష్ట్ర మాజీ డీజీపీ పేర్వారం రాములును పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించింది. దీంతో పాపన్న కోటకు పూర్వ వైభవం ఖాయమని అందరూ ఆశించారు. కానీ నిరాశే మిగిలింది. నాలుగు శతాబ్దాల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన పాపన్న కోట శిథిలావస్థకు చేరుకోవడంతో మర మ్మతుల పనుల కోసం 2016లో ప్రభుత్వం రూ.12లక్షలు మంజూరు చేయగా శిథిలమైన కోట కొంత భాగం మరమ్మతు పనులకే సరిపోయాయి. 2019లో రెండో సారి బీఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక శిథిలమవుతున్న ఖిలాషాపూర్ పాపన్నకోట పునరుద్ధరణకు రూ.4.75 కోట్లతో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖలు ప్రతిపాదించగా, దశలవారీగా నిధులు కేటాయించింది. పునరుద్ధరణలో భాగంగా కోట ప్రాంగణంలో సర్వాయి పాపన్న స్మృతి వనం, కోటకు పూర్వ వైభవం తీసుకురావడం తదితర ప్రతిపాదనలు ఉన్నా అవేవీ ఆచరణకు నోచుకోలేదు. దశలవారీ నిధుల కేటాయింపులతో కోట మధ్యలో ఉన్న బురుజు నిర్మాణం, కూలిపోయే పరిస్థితిలో ఉన్న గోడలకు తాత్కాలిక మరమ్మతు పనులు చేసి వదిలేశారు. 2021లో కురిసిన భారీ వర్షాలకు కోటలోని ఒక భాగం కూలిపోగా, రూ.50లక్షలతో పునరుద్ధరించగా.. కోటలోని మిగిలినభాగంలోనిగోడలు శిథిలమైకూలుతున్నాయి.

ఇకనైనా పునరుద్ధరణకు నోచుకునేనా?

కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఖిలాషాపూర్ పాపన్న కోట పునరుద్ధరణపై దృష్టి పెడుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కోటను పర్యాటక ప్రాంతంగా గుర్తించాలని, పాపన్న స్మృతివనం నిర్మించడంతో పాటు కోట సంపూర్ణ స్థాయి పునరుద్ధరణకు సరిపడా నిధులు కేటాయించి.. పాపన్న కోట ప్రాముఖ్యతను, ఆనవాళ్లను సజీవంగా నిలిపి భావి తరాలకు అందించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోట పునరుద్ధరణ కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను తెచ్చేలా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

పాపన్న కోటకు కొత్త శోభ రావాలి

బాల్నె రాజయ్య, ఖిలాషాపూర్



కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఖిలాషాపూర్ పాపన్న కోటకు కొత్త శోభ రావాలని ఆశిస్తున్నాం. కోట చరిత్ర, ముఖ ద్వారం, బురుజు, సొరంగ మార్గం తదితర విషయాల గురించి మా పెద్దలు చెబుతుంటే విని ఆశ్చర్యపోయే వాళ్లం. అలాంటి 350ఏళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కోట శిథిలమవుతుంటే బాధనిపిస్తోంది. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పోరాట వీరుడు పాపన్న ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు తెలిసేలా కోటకు కొత్త శోభ తీసుకొచ్చే దిశగా చర్యలు తీసుకోవాలి.

పర్యాటక కేంద్రం చేయాలి

ముప్పిడి శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ ఖిలాషాపూర్



బహుజనుల రాజ్యాధికారం కోసం మూడున్నర శతబ్దాల క్రితమే పోరాటం సాగించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న నిర్మించిన కోట పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి. పాపన్న స్మృతి వనం ఏర్పాటు చేసి పాపన్న పేరిట పెద్ద కమ్యూనిటీ హాల్ నిర్మించాలి. పాపన్న పోరాట చరిత్ర అందరికీ తెలిసేలా ఖిలాషాపూర్‌ను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలి. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి.

నేడు సర్వాయి పాపన్న జయంతి

జనగామ రూరల్, ఆగస్టు 17: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామని, ప్రజలు హాజరై జయప్రదం చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి జంగా పరామర్శ

పాలకుర్తి, ఆగస్టు 17: మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన మాజీ సర్పంచు కొంరోజు సోమన్న సతీమణి కనకలక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కనకలక్ష్మి భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ 30ఏళ్ల నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న కనకలక్ష్మి మరణం తీరని లోటన్నారు. ఆయన వెంట నాయకులు బిర్రు సోమేశ్వర్, దామోదర్‌రెడ్డి, కూన భాస్కర్, అశోక్, సత్తిరెడ్డి, జక్కుల వేణుమాదవ్ ఉన్నారు.

వృద్ధురాలి అదృశ్యం

చిలుపూర్, ఆగస్టు 17: మండలంలోని శ్రీపతిపల్లిలో ఓ వృద్ధురాలు(76) అదృశ్యమైంది. శనివారం ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన కర్ణకంటి రమణమ్మకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారులెవరూ స్థానికంగా ఉండకపోవడం, పదేళ్ల క్రితమే భర్త చనిపోవడంతో గ్రామంలో ఒంటరిగా నివసిస్తోంది. కాగా, ఒంటరితనాన్ని భరించలేక మనస్తాపం చెందిన ఆమె ఈనెల 13న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు సమీప బంధువులను వాకబు చేసినా ఆచూకీ లభించక పోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్, ఆగస్టు 17: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ మొదటి సంవత్సరం సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళిశాఖ జిల్లా అధికారి చౌడేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో చేరేందుకు తాజాగా 10వ తరగతి పూర్తిచేసిన వారు దరఖాస్తులు ఈ నెలాఖరు వరకు అందజేయాలన్నారు. మరిన్ని వివరాలు టీఎస్‌హెచ్‌టీ.తెలంగాణ.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. వివరాలకు 90300 79242 నంబరులో సంప్రదించాలన్నారు.

కడియం ఆదేశాలతో కదిలిన అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 17: స్టేషన్‌ఘన్‌పూర్‌లో వెజ్, నాన్‌వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటుకు సైదవారి కుంట స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న స్థలానికి అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాతహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైదవారి కుంట సర్వే నెంబరు 627లో ఉన్న 3.01 ఎకరాల స్థలానికి హద్దులు గుర్తించి ఏర్పాటు చేశామన్నారు. అక్రమ కట్టడాలు నిర్మించిన వారికి నోటీసులిచ్చామని, వాటిని తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు నరేష్, రాజు, ఎమ్మార్ఐ రవీందర్, ఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మతతత్వ రాజకీయాలతో ప్రమాదం

▸▸ సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర నేత మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న మూర్తి

పాలకుర్తి, ఆగస్టు 17: దేశంలో మతతత్వ రాజకీయాలు ప్రమాదకరంగా మారాయని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు నయనాలశెట్టి మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వామపక్ష పార్టీల నుంచి గుమ్మడిరాజు సాంబయ్య, తాళ్లపల్లి మల్లయ్య, పోలాస సోమయ్య, అంబోజు సోమన్న, కోతి సుధాకర్, కొనకటి కలింగరాజు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీలో చేరగా మూర్తి వారికి ఎర్ర కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ అవినీతి, అవకాశవాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజలకు అందించాలని అన్నారు. అటు దేశంలో ఇటు రాష్ట్రంలో మతతత్వ రాజకీయాలు ప్రజలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నాయని ధ్వజమెత్తారు. మత రాజకీయాలను ఎదుర్కొనేందుకు ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని, ఇక్కడ విప్లవ వారసత్వాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రామేష్‌రాజా, నాయకులు అనంతోజు రజిత, జీడి సోమయ్య, షేక్ హసన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా కార్యదర్శిగా గుమ్మడిరాజు సాంబయ్య ఎన్నికయ్యారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా తెలిపారు. జిల్లాలో లిబరేషన్ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు మూర్తి సమక్షంలో జిల్లా కమిటీని నిర్మాణం చేసినట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

దేవరుప్పుల, ఆగస్టు 17: ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దేవరుప్పులలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన ప్రకారం... మండల కేంద్రానికి చెందిన దాసగాని కొండయ్య కుమారుడు రంజిత్(24) కారు కొనుక్కుని సొంతంగా డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రెండు నెలల క్రితం కారును డ్రైవింగ్ చేస్తూ ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో కారు నుజ్జైంది. అతను కూడా గాయపడ్డాడు. దీంతో ఫైనాన్స్‌లో తీసుకున్న కారు కిస్తీలు కట్టలేక, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తాళలేక మానసిక ఒత్తిడికి గురై శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని చనిపోయినట్లు ఎస్సై వెల్లడించారు. తండ్రి కొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

చిలుపూర్, ఆగస్టు 17: మండలంలోని కొండాపూర్‌కు చెందిన ఓ వ్యక్తి పాముకాటుకు గురవడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం... గ్రామానికి చెందిన ముత్యాల వెంకట్రాజం(50) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు రోజుల క్రితం వ్యవసాయ బావి వద్దకు పశువులకు గడ్డి కోసేందుకు వెళ్లాడు. గడ్డి కోస్తుండగా కాలుకు ఏదో కుట్టినట్లు మంటలు వచ్చాయి. కాసేపటికే అతను అపస్మారక స్థితికి చేరడంతో కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో పరిస్థితి విషమించడంతో శనివారం సాయంత్రం వెంకట్రాజం మృతి చెందాడు. ఆయనకు భార్య ఎల్లమ్మతో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత చంద్రయ్య మృతి

▸▸ మాజీ ఎమ్మెల్యే రాజయ్య, నేతల నివాళి



నివాళులర్పిస్తున్న డాక్టర్ రాజయ్య

జఫర్‌గఢ్, ఆగస్టు 17: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దండు చంద్రయ్య (85) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మండలంలోని రఘునాథ్ పల్లికి చెందిన చంద్రయ్య మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, గ్రామ సర్పంచ్‌గా పార్టీకి, ప్రజలకు విశేష సేవలందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం చనిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలియగానే మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గ్రామానికి వెళ్లి చంద్రయ్య పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, స్థానిక మాజీ సర్పంచ్ బొమ్మినేని వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, ఆకుల కుమార్, సురేందర్‌రెడ్డి, కృష్ణమూర్తి, నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

సబ్‌జైల్‌ను సందర్శించిన జడ్జి

జనగామ రూరల్, ఆగస్టు 17: జనగామ జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ శనివారం సందర్శించారు. ఖైదీల కేసుల రికార్డులు, వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. జైలులో ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదును కంప్లయింట్ బాక్స్‌లో వేస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మెంబర్ మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ ఇట్టబోయిన జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

20న జాబ్‌మేళా

జనగామ రూరల్, ఆగస్టు 17: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈనెల 20న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.మల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ మైక్రో ఫిన్ ప్రైవేటు కంపెనీలో రిలేషన్‌షిప్ ఆఫీసర్లుగా, బ్రాంచ్ రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పని చేసేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. రిలేషన్‌షిప్ ఆఫీసర్‌కు ఇంటర్ అర్హతతో 20-28 ఏళ్లు, మేనేజర్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ అర్హతతో 20-30ఏళ్ల అభ్యర్థులు అర్హులవుతారన్నారు. అర్హత, ఆసక్తి గల వారు తమ బయోడేటా, అర్హత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలతో మంగళవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయంలో హాజరు కావాలన్నారు. వివరాలకు 79954 30401 నంబరులో సంప్రదించాలని కోరారు.

కోల్‌కతా ఘటనపై వైద్యుల నిరసన

పాలకుర్తి, ఆగస్టు 17 : పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనను నిరసిస్తూ పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆర్ఎంపీల సంఘం, లయన్స్ క్లబ్, ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పుల్లయ్య, రాపాక విజయ్, బజ్జూరి వేణు, చిదిరాల మహేందర్, డాక్టర్ అపర్ణ, సారంగపాణి పాల్గొన్నారు.

• రఘునాథపల్లి : కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్ అన్నారు. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త వైద్య ఆరోగ్య సిబ్బంది పిలుపు మేరకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది యశోద, కల్పన, దనలక్ష్మి, సునీత, సంగీత, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండరి పాల్గొన్నారు.



పాలకుర్తిలో నిరసన తెలుపుతున్న ఐఎంఏ బాధ్యులు, ఇతరులు

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు

కొడకండ్ల, ఆగస్టు 17: మండల కేంద్రంలోని శనైశ్చరాలయంలో శనిత్రయోదశిని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణ మాసంలో వచ్చిన శనిత్రయోదశి సందర్భంగా శనివారం ఉదయం నుంచి భక్తులు చేరుకుని శని విగ్రహానికి నువ్వుల నూనెతో అభిషేకం నిర్వహించి శనిగ్రహ మూలమంత్ర హోమాల్లో పాల్గొన్నారు. అర్చకుడు పిండిపోలు మౌర్య మాట్లాడుతూ వివాహం ఆలస్యం అయ్యేవారు, సంతానం కోసం, అనారోగ్య సమస్యలు, ఆర్థిక, తదితర సమస్యలతో బాధపడేవారు, జాతక రీత్యా శని గ్రహ దోషం ఉన్నవారు శనిత్రయోదశి పూజల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ పూజల్లో సురేందర్, మురారిశెట్టి అనిల్, అంజయ్య, లక్ష్మి, కళ్యాణి, ప్రసాద్, సువర్ణ, ముత్తినేని సోము తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న పట్టణం : సీపీఎం

జనగామ రూరల్, ఆగస్టు 17: జనగామ పట్టణం మురుగు వాసనతో కంపు కొడుతున్నప్పటికీ మునిసిపల్ అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యుడు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో సమస్యలు పేరుకుపోయినప్పటికీ అధికారులకు, పాలకవర్గానికి చీమ కుట్టినట్లయినా లేదన్నారు. మురుగు కాల్వల్లో ఎక్కడ చూసినా దోమలు, పందులు స్వైర విహారం చేయడంతో స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. చీటకోడూరు రిజర్వాయర్ నుంచి తాగునీరు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. సమావేశంలో జోగు ప్రకాష్, ఎండీ.అజారుద్దీన్, కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రభుత్వం అండ

▸▸ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్

జనగామ రూరల్, ఆగస్టు 17: నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ అన్నారు. జనగామ మండలంలోని గోపరాజుపల్లిలో అజయ్‌కుమార్ అనే యువకుడికి కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు కాలును తొలగించారు. కృత్రిమ కాలు ఏర్పాటుకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా, విషయం తెలుసుకున్న కిరణ్‌కుమార్ మానవతా దృక్పథంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించగా, చికిత్స కోసం రూ.1.50లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. కిరణ్‌కుమార్ ఎల్‌వోసీ పత్రాన్ని శనివారం అజయ్‌కుమార్ కుటుంబసభ్యులకు ఆయన అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనారోగ్యం బారిన పడిన వారికి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం ఎల్‌వోసీ పత్రాలను అందజేసి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొన్నె మహేందర్‌రెడ్డి, దూడల సిద్ధయ్య, తోటపల్లి రాజిరెడ్డి, నరేష్, మల్లేశ్, కొండ శ్రీలత, శ్రీదర్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

బచ్చన్నపేట, ఆగస్టు 17: గ్రామ సమస్యలను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామస్థులు శనివారం కోరారు. పంచాయతీ కార్యదర్శి సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాడని, చిన్న గ్రామమైనా కనీసం వీధి దీపాలు వెలగడం లేదని, మురుగు కాలువలు శుభ్రం చేయించడం లేదని ఆరోపించారు. గ్రామస్థులకు అందుబాటులో ఉండకపోవటంతో పింఛన్‌దారులు, ఇతర అవసరాలు ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణం విషయంలో, ఇతర సర్టిఫికెట్లకు చేతివాటం చూపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడుతున్నాడని, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గీస సందీప్, లక్ష్మి, పొన్నం బాలవ్వ, బచ్చలి బాలవ్వ, యాదమ్మ, బల్లెపు లక్ష్మి, హంసవ్వ తదితరులు కోరారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

▸▸ కొండాపూర్ శివారు ఎర్రకుంట తండాలో మహిళల తండ్లాట



తండాలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

చిలుపూర్, ఆగస్టు 17: తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కొండాపూర్ శివారు ఎర్రకుంట తండాలో శనివారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. సమాచారమందుకున్న మాజీ సర్పంచ్ లోడెం రజిత-రవీందర్ అక్కడికి చేరుకుని వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రజితతో పాటు గుగులోతు నీల, భూక్య బుజ్జమ్మ మాట్లాడుతూ వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు తండాకు రాకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. తండాతో పాటు కొండాపూర్‌లో సైతం ఇదే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను స్థానిక పంచాయతీ సెక్రటరీ రాజుతో పాటు మండల ప్రత్యేకాధికారి విక్రమ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ప్రయోజనం శూన్యమని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు లోడెం రవీందర్, గాలి ప్రవీన్, కేలోతు గంగమ్మ, చాందిని, జ్యోతి, నముకు, గుగులోతు రాజమ్మ, భూక్య చిలకమ్మ, గుగులోతు పరంగి తదితరులు పాల్గొన్నారు.